తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
30 జూన్ 2024
పేజీలు : 08

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో ఇష్టరీతి అంచనాపై సీఎం ఆగ్రహం





**వరంగల్ ఈస్ట్, జూన్ 29 (జనం సాక్షి) :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అప్రూవ్ లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని ప్రశ్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారునిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమెంటన్న సీఎం.నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డినిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ హనుమకొండ జిల్లాలో పర్యటన కోసం శనివారం వచ్చిన ముఖ్యమంత్రి ముందుగా గీసుకొండ మండలంలోని టెక్స్టైల్ పార్కులో సందర్శించారు అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు వన మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. అంతేకాకుండా వరంగల్ నగరంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

వరంగల్ ప్రతినిధి, జూన్ 28(జనం సాక్షి) : హైదరాబాద్ నుండి వరంగల్ గీసుకొండ మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా నేరుగా శనివారం మధ్యాహ్నం 01:15 గంటలకు చేరుకున్నారు. మంత్రులు హెలికాప్టర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ లు చేరుకోగా టెక్స్టైల్ పార్కు హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్, మిగతా 2లో..



## నిషేధిత గుట్కా పట్టివేత

- **ఆరు లక్షల విలువచేసే గుట్కా స్వాధీనం**

**భైంసా జూన్ 29 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వం గుట్కా పైన నిషేధం విధించినందున నిర్మల్ జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిలా (ఐపిఎస్) ఆదేశాల మేరకు మరియు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో భైంసా పట్టణ సిఐ రాజా రెడ్డి మరియు ఎస్ఐ లు షరీఫ్ మరియు నారాయణ్ సింగ్ పోలీస్ స్టేషన్లో మూడు బృందాలుగా విడిపోయి భైంసా పట్టణంలోని అన్ని షాపులపై మరియు గోదాము లపై ఏక కాలం లో మరియు తనిఖీ చేసి 6 లక్షల రూపాయల గుట్కా ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ నిషేధ గుట్కా మరియు తంబాకు సంబదిత ఉత్పత్తులు ఎవరైనా అమ్మిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడతాయి మిగతా 2లో..



# ప్రయాణం ప్రాణసంకటం

## వాగులతో సహవాసం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలానికి బ్రిడ్జీలు అచ్చిరావడం లేదు. చుట్టూ వాగులున్న ఈ ప్రాంతంలో ఒక బ్రిడ్జీ పనులు మధ్యలోనే ఆగిపోగా, వాడకంలో ఉన్న మరో బ్రిడ్జీ గత ఏడాది వర్షాలకు కూలిపోయింది. దీంతో వాగులో ప్రయాణాలు ఈ ప్రాంత ప్రజలకు ప్రాణసంకటంగా మారాయి. ప్రయాణాలు సాఫీగా సాగాలని, రవాణా మార్గాలను మెరుగు పర్చాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిధులు మంజూరు చేస్తే, ఆ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనులు నాసిరకంగా ఉండడంతో ఐదారేళ్లు కూడా వంతెనలు పగడ్భందీగా ఉండడం లేదు. జిల్లాలోని టేకుమట్ల, రాఘవరెడ్డిపేట మధ్య గల చలివాగుపై హైలెవల్ వంతెన నిర్మించినా గత ఏడాది కరిసిన వర్షాలకు వాగులో వరద వచ్చి వంతెన కూలిపోయింది. అదేవిధంగా ఇదే మండలంలోని గరిమిల్లపల్లి శివారు మానేరువాగులో హైలెవల్ వంతెన నిర్మాణ పనులు ప్రారంభమై ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పూర్తికాలేదు. అసంపూర్తిగా ఉన్న ఈ వంతెనపై గల దిమ్మెలు కూడా ఇటీవలె గాలివానకు కూలి కింద పడ్డాయి. ప్రస్తుత వర్షాకాలం ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది..**

- టేకుమట్లకు 'అచ్చిరాని' బ్రిడ్జీలు..
- ఒకటి కూలింది.. మరొకటి ఆగింది..
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న జనం..
- వానాకాలం.. ఈ ప్రాంత వాసులకు కష్టకాలం..
- కోట్లు మంజూరైనా.. ఫలితం శూన్యం..

- టేకుమట్ల/జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో (జనంసాక్షి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో బ్రిడ్జీల పరిస్థితి కడుదయనీయంగా మారింది. జిల్లా సరిహద్దు ప్రాంతమైన టేకుమట్ల మండలంలో మెరుగైన రవాణా సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిల్లపల్లి, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య గల మానేరు వాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యపు నీడలు మిగతా 3లో..



# నిర్మాణ పనులలో వేగం పెంచాలి

- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన..
- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి..




**ములుగు ప్రతినిధి, జూన్ 29(జనంసాక్షి) :** జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్ తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాల లో ఎన్ని కోర్స్ లు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది, వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే తదితర అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



**ములుగు ప్రతినిధి, జూన్ 29(జనంసాక్షి) :** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఎ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ఓ పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పట్టివేత



అని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు ఎండి షరీఫ్, నారాయణ సింగ్, ఏఎస్సై తారచాంద్, కానిస్టేబుల్స్ భుషాను, రమేష్, శైలేష్, సాయి ప్రశాంత్, శంకర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా గంపల శివకుమార్



**ఏటూరునాగారం, జూన్ 29(జనంసాక్షి) :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షులుగా గంపల శివకుమార్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ప్రకటించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల అధ్యక్షుడు నియమితులైన గంపల శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకి ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి)ని మండలంలో, జిల్లాలో బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ కమిటీలను పూర్తిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని స్పష్టం చేశారు.

## నిత్య అవసర సరుకుల అందజేసిన రెయిన్‌బో యూత్



**తరిగొప్పుల, జూన్ 29 (జనంసాక్షి) :** తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి కి చెందిన బావడపల్లి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు కాగా బాధిత కుటుంబ సభ్యులను రెయిన్బో యూత్ సభ్యులు శనివారం పరామర్శించి 25 కిలోల బియ్యం ఐదు కిలోల వంటనూనె అందజేశారు పరామర్శించిన వారిలో రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం రాజు ఉపాధ్యక్షులు జొన్నగోని రవీందర్ భోగం అనుప్ అత్తర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో ఇష్టరీతి అంచనాపై సీఎం ఆగ్రహం

మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా,ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి, నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని మామిడాల, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తదితరులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. టెక్స్టైల్ పార్కువద్ద వన మహోత్సవం లోగోను మంత్రులు, ఇతరు ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. టెక్స్టైల్ పార్క్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చేతుల మీద మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు సంబంధించిన వివరాలైన ఇప్పటి వరకు ఎన్ని కంపెనీలు వచ్చాయి, ఎంత మందికి ఉపాధి లభిస్తుందనే వివరాలతో పాటు టెక్స్టైల్ పార్కు కు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. టెక్స్టైల్ పార్కు కు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం పరిశీలించారు. టెక్స్టైల్ పార్కు పరిశీలన అనంతరం రోడ్డు మార్గంలో ప్రత్యేక కాన్వాయ్ లో వెళ్లారు.

**సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 29 , (జనం సాక్షి ) :** వరంగల్, హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పరిశీలనకు వచ్చిన తెలంగాణ పిసిసిఅధ్యక్షుడు,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురా లు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం
- సీఐ బంధం ఉపేందర్ రావు



**దోర్నకల్, జూన్ 29 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సిఐ బంధం ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలో దోర్నకల్ మండలంలోని రాముతండా గ్రామంలోని రాము తండా, లాకావత్ తండాలలో శనివారం గుడుంబాస్థావారాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.ప్రభుత్వ నిషేధిత చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బంధం ఉపేందర్ రావ్ హెచ్చరించారు. గుడుంబా తాగడం వల్ల ఆరోగ్యాన్ని కలిగే నష్టాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ రావు, ఏఎస్సైలు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం ప్రాణసంకటం





కమ్ముముకున్నాయి. రూ.47 కోట్లు మంజూరైనా, వంతెన నిర్మాణ పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. పనులు మొదలై ఎనిమిదేళ్లు గడిచినా, ఇంతవరకు పూర్తి కాకపోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే రెండు జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యం ఎంతో మెరుగుపడుతుంది. ఈ వంతెన నిర్మాణం కోసం సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజలు సరిహద్దులు దాటాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వంతెన నిర్మాణం పూర్తి కావాలని ఎదురు చూస్తున్నప్పటికీ, అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది.

**గత ఏడాది కూలిన టేకుమట్ల బ్రిడ్జీ..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల, రాఘవరెడ్డిపేట హైలెవల్ వంతెన గత ఏడాది వరదలకు కూలిపోయింది. ఏళ్ల తరబడి చెక్కుచెదరకుండా ఉండాల్సిన వంతెన ఐదేళ్లు కూడా గడవకముందే కూలిపోయింది దీంతో ఈ ప్రాంతంలో కూడా రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. టేకుమట్ల మండల కేంద్రం శివారులో రూ.21 కోట్లతో నిర్మించిన వంతెనను 2018లో ప్రారంభించారు. కాగా గత ఏడాది జూలై నెలలో వచ్చిన భారీ వరదలకు వంతెన మధ్యలో కుంగిపోయి కూలింది. అప్పటినుండి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, కూలిపోయిన వంతెనపై పాదాచార్యులు ద్విచక్ర వాహనాలు వెళ్లేలా తాత్కాలికంగా చిన్న ఇనుప వంతెనను ఏర్పాటు చేశారు. శాశ్వత పనులు చేపట్టకపోవడంతో ఈ ప్రాంతంలో భారీ వాహనాలు వెళ్ళని పరిస్థితి ఏర్పడింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకుని బ్రిడ్జి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. తొందరలోనే ఈ వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాలు కురిసి వరదలు ఉప్పొంగితో రెండు మార్గాలకు రాకపోకలు నిలిచిపోయే అవకాశాలున్నాయి. ప్రస్తుతం మానేరువాగులో వరద ఉధృతి పెరగడంతో రాకపోకలకు ఇబ్బందులు మొదలయ్యాయి. గమ్యస్థానాలకు చేరేందుకు ద్విచక్ర వాహనదారులు వాగులో నరకయాతన అనుభవిస్తున్నారు.

**వర్షాకాలం వచ్చిందంటే భయం భయం..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సరిహద్దు గ్రామమైన గరిమిల్లపల్లి శివారులోని మానేరువాగు వర్షాకాలంలో ఉప్పొంగి ప్రవహిస్తుంది. వర్షాకాలం వచ్చిందంటే ఈ వాగు సరిహద్దు గ్రామాల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పనికి పోతుంటారు. కురిసిన వర్షాలకు వాగు ఉప్పొంగితే ఈ ప్రాంతంలో ఎప్పుడు ప్రాణనష్టం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. వాగుకు అవతలి వైపు పంట పొలాలు ఉండడంతో రైతులు వాగు దాటాలంటే నానా తిప్పలు పడుతుంటారు. గీత కార్మికులు వాగు దాటి తాటి చెట్లు ఎక్కాలన్న ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఎంతో సాహసంతో వాగును దాటాల్సి వస్తుంది. వేసవికాలంలో వాగులో నీటి ప్రవాహం తగ్గగానే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మొరం పోసి తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. మళ్లీ వర్షాకాలంలో వరద ఉధృతికి రోడ్డు కొట్టుకుపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో వాగుకు ఇరువైపుల ఉన్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాగవతల ఉన్న పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని గ్రామాలది అదే పరిస్థితి, మానేరువాగు కారణంగా రెండు మండలాల ప్రజలు కొన్నేళ్లుగా నరక యాతన అనుభవిస్తూనే ఉన్నారు. దశాబ్దాలకాలం క్రితమే అప్పటి ప్రభుత్వాలకు వాగు పరిస్థితిపై ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం దక్కలేదు. మనేరువాగులో రోడ్డు పొడవు విస్తీర్ణం ఎక్కువ ఉన్నందున అధికంగా నిధులు కావాల్సి ఉంటుందని మభ్య పెట్టి దాటవేసిన పరిస్థితులలో ఎట్టకేలకు ఎనిమిదేళ్లక్రితమే నిధులు మంజూరైనా పనుల్లో కదలిక లేకుండా పోయింది.

**2016లో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన..**

జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల సరిహద్దు ప్రాంత ప్రజల కోరిక మేరకు మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించి 2016లో రూ.47 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు 2016 ఆగస్టు 4న మానేరువాగుపై వంతెన నిర్మాణానికి అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మంథని ఎమ్మెల్యే పుట్ట మధులు ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. దీంతో దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న బ్రిడ్జి నిర్మాణం కల నెరవేరబోతుందని ఈ ప్రాంతవాసులు ఉబ్బి తబ్బిబ్బయ్యారు. కానీ ఎనిమిదేళ్లుగా ఎదురుచూపులే మిగిలాయి. ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడెప్పుడా అని వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. మానేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరై, శంకుస్థాపన చేసినప్పటికీ, ఇంకా నిరాశలోనే ఈ ప్రాంత ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఈ వంతెన పూర్తయితే రెండు జిల్లాల సరిహద్దు మండలాలకు ఎంతో ఊరటనిచ్చే అంశం అయినప్పటికీ, ఆ వంతెన పూర్తవుతుందనే కల కలగానే మిగిలింది. టేకుమట్ల మండలం గరిమిల్లపల్లి, ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్యలో మానేరువాగు సుమారు కిలోమీ టర్ వెడల్పు విస్తీర్ణంలో ప్రవహిస్తుంది. ప్రమాదమని తెలిసినా వాగుకిరువైపుల గల రైతులు, గీతకార్మికులు వాగు ఉప్పొంగి ప్రవహించినపుడు టిన్నులు నడుముకు కట్టుకుని, ఈదుతూ వెళ్లి తమ పనులను ముగించుకుంటున్నారు. కొంతమంది ప్రయాణికులు కూడా ప్రాణాలకు తెగించి ఈదుతూ గమ్యస్థానాలకు వెళ్తున్న పరిస్థితులు ఇక్కడ ఎదురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు పూర్తి కాకపోవడం పట్ల రెండు జిల్లాల సరిహద్దు మండలాల ప్రజలు అసంతృప్తికి లోనవుతున్నారు.

**వంతెన నిర్మిస్తే తగ్గనున్న దూరభారం..**

మానేరువాగుపై హైలెవల్ వంతెన నిర్మిస్తే దూరభారం తగ్గనుంది. పెద్దపల్లి జిల్లా మంథనికి రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. మానేరువాగు మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల, టేకుమట్ల మండలాల నుంచి మంథని వెళితే కేవలం 35 కిలోమీటర్ల దూరం మాత్రమే వస్తుంది. మొత్తం మీద 50 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. వంతెన నిర్మాణంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి, మంథని డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులతో పాటు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, పరకాల, హన్మకొండ, వరంగల్ లతో పాటు జమ్మికుంట, హుజూరాబాద్ తదితర పట్టణాలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఈ ప్రాంతం మీదుగా వెళ్లనున్నాయి. గతంలో వేసవి వచ్చిందంటే వాగులో తాత్కాలిక మట్టిరోడ్డు ఏర్పాటు చేసేవారు. దీంతో మంథని, పరకాల డిపోలకు చెందిన బస్సులు టేకుమట్ల, చిట్యాల మండలాల మీదుగా నడిపించేవారు. రోడ్డు సరిగా లేక, వంతెన పూర్తికాక ప్రస్తుతం బస్సులను నడిపించలేకపోతున్నారు. వంతెన నిర్మాణం జరిగితే ఆర్టీసీ బస్సులు నడువనున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగుపడి, వ్యాపారపరంగా గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.

# జాడలేని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి

- **నెరవేరని గ్రామ సమస్యలు**
- **నెలలు గడిచినా వెలగని వీధిదీపాలు,**
- **దోమల ఫాగింగ్ కనుమరుగు**
- **మరిచిన మిషన్ భగీరథ టాంక్ పరిశు భ్రత**
- **చెత్తా చెదారంతో నిండిపోయిన మురికి నీటి కాలువలు....**



**ఏటూరునాగారం, జూన్ 29(జనంసాక్షి) :** మండల కేంద్రానికి దగ్గర్లో ఉన్న రామన్నగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు అద్దం పట్టేలా కనిపిస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగిసి 4 నెలలు పూర్తి కావస్తుంది ఊర్లోని సమస్యలు ఏ దారిన కనిపించిన చెప్పుకోడానికి గ్రామ నివాసి సర్పంచ్ చెప్పుకునే వాళ్ళు కానీ పదవి కాలం అనంతరం ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది, ఇటు గ్రామ సమస్యలకు, ప్రభుత్వానికి వారదులుగా వారి పని నియమ నిబంధనలను అప్పచెప్పారు,కానీ గ్రామాల్లో నెలకొన్న పలు ప్రధాన సమస్యలు వర్షాకాలం ఏ దారిన ఏ విష సర్పం ఉందో,ఎక్కడ ఏ విష పురుగు ఉందో దారిన పోయే బాట సారులకు భయంతో అడుగులు వేసే సందర్భాలు కనిపిస్తుంది. నెలలు గడిచినా వెలగని వీధి ద్వీపాలు , ఈ విషయాన్ని పలు మార్లు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా గ్రామ పంచాయతీకి నిధులు రావడం లేదు, కొన్ని నెలలుగా బిల్లులు రావడం లేదని అన్నారు అయినప్పటికీ వీధి ద్వీపాల ఖర్చును కేంద్ర ప్రభుత్వమే విడుదల చేస్తుంది ఆ ఫండ్ దేని కోసం వాడారు అని ప్రశ్నిస్తున్నారు. ఊరిలో కిలో మీటర్ వైశాల్యం ఉన్న గ్రామంలో రెండు మిషన్ భగీరథ మంచి నీటి ట్యాన్క్ లు ఉన్నాయి వీటిని నెలకు రెండు సార్లు బిలీచింగ్ పౌడర్ తో కడిగి శుభ్రం చెయ్యాలి కానీ నెలకు ఒక్కసారి కూడా లేదు దీని వలన వీటి పైనే ఆధారపడి ప్రజలకు కలుషిత నీటి వలన అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. నీటి ట్యాన్క్ ల చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోయి అక్కడికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి కనిపిస్తోంది కనీసం గడ్డి మందు కొట్టే సందర్భం కనపడలేదు.గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రాక్టర్ సాయంతో ప్రతి రోజు ఊర్లో చెత్త సేకరణ చెయ్యాలి వారానికి ఒక్కసారి కూడా కనిపించడంలేదు ఇవన్నింటికి గ్రామ పంచాయతీ దగ్గర నిధులు లేవని చెప్పుకునే ముందు ప్రతి సంవత్సరం ఇంటి పన్నులు వసూలు చేసి దేని కోసం వినియోగిస్తున్నారు, బందెలా దొడ్డి టెండర్ డబ్బులు ఏమైనట్లు, అది వరకు వచ్చిన నిధులు దేని కోసం ఖర్చు చేశారు అని కలిసిన ప్రతి నలుగురు మాట్లాడుకుంటున్నారు, కనీసం వర్షం వచ్చినప్పుడు రోడ్లకు ఇరు వైపులా బిలీచింగ్ పౌడర్ చల్లలేదు, ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు ఊర్లో ఉన్న సమస్యలు తెలుసుకొని,ప్రతి రోజు గ్రామంలో పర్యటించి ఏ మూలన ఏ సమస్య ఉందో కనీస పరిస్థితులను అయిన నివారించాలని ఈ విషయం మీద జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.

## అంగన్వాడీ ఏకరూప దుస్తులు 5 వరకు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**



ములుగు ప్రతినిధి, జూన్ 29 (జనంసాక్షి) : అంగన్వాడీ ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్సాబ్ పల్లి గ్రామంలో మహిళ సంఘ సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ఆసక్తి కలిగిన మహిళ స్వయం సంఘాల సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని, ఒక క్రమ పద్ధతిలో కుట్టే ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించిన గడువులోపు అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూన్29,జనంసాక్షి,,** ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శనివారం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాల వారీగా ధరణి దరఖాస్తులు, ఇప్పటివరకు పూర్తి అయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రత్యేక కార్యదర్శి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలాల వారీగా వచ్చిన ధరణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు, తహసీల్దార్, ఆర్డిఓ స్థాయిలలో పరిష్కరించినవి, తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గణాంక దర్శన పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** గణంకాల పితామహుడు ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినం పురస్కరించుకొనిజాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి కార్యాలయంలో ముఖ్య ప్రణాళిక శాఖ తయారు చేసిన జిల్లా గణాంక దర్శని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ.సీ మహల్ నోబిస్ చేసిన గణాంకలు రూప కల్పనపై కొనియాడారు. ప్రణాళికల రూపకల్పనలో ఆయన చేసిన గణాంకాలను ఇప్పటికీ ఉపయోగించు కుంటున్నామని తెలిపారు.డాటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవటం అనే అంశంపై డాటా సేకరణ, విశ్లేషణకు ప్రాముఖ్యత ఉందన్నారు. అంతకుముందు మహానుభావుని జన్మదినాన్ని పురష్కరించుకొని ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జిల్లా ప్రణాళిక అధికారి శామ్యూల్, సిబ్బందితో కలిసిపీ.సీ మహల్ నోబిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రణాళిక అధికారులు, గణాంకాల అధికారులు రత్నమాల, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ అలివేలు, మహిన, భార్గవ్, సీనియర్ సహాయకులు సుజాత తదితరులు పాల్గొన్నారు

# కూలి పెంచాలి భూమి పంచాలి



**వ్యవసాయ కార్మిక సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి సింగార రమేష్**

**బచ్చన్నపేట జూన్ 29 ( జనం సాక్షి)** కూలి పెంచాలి . భూమి పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్య దర్శి సింగారం రమేష్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని అతిథి గృహం ఆవరణలో పింజ ఎల్లయ్య కూరపాటి లక్ష్మి అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మహాసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్ననాంచెర్ల రెవెన్యూ శివారు గోపాల్ నగర్ గ్రామంలో 174 సర్వే నంబర్ గత కొంతకాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని అక్కడ ఉంటున్న ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు అలాగే ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులకు పెంచి 600 రూపాయల కూలి పెంచాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చేవరకు వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారికి అండగా నిలబడి వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ మహాసభలో మండల అధ్యక్షులుగా ఇంజ ఎల్లయ్య కార్యదర్శిగా తాళం రాములు ఉపాధ్యక్షులుగా కొడుకుల సిద్దయ్య కూరపాటి లక్ష్మి సహాయ కార్యదర్శిగా బొట్టు కలమ్మ భూమయ్య కమిటీ సభ్యులుగా పయ్యావుల శ్రీలత పాకాల కవిత బింగి అరుణ తుర్కపల్లి సుజాత భావనలపల్లి సంపూర్ణ దానబోయిన బాలరాజు శాకంపల్లి కనకయ్య కనకం విజయ్ విద్యాల శ్రీలత కొలుగూరి అరుణ చెన్నూరి మాధవి లను ఎన్నుకోవడం జరిగింది

## ఫాతిమా కాన్వెంట్ స్కూల్ లీడర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్ నగర్ రూరల్:29 జూన్ (జనం సాక్షి)** పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ పాఠశాలలో శనివారం జరిగిన స్కూల్ లీడర్లుగా ఎన్నికైన ప్రతినిధుల యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకుని, సిర్పూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యి ఈ స్థాయికి వచ్చానని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఈ పాఠశాల మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సహకారంతో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒరిస్సా ముఖ్యమంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ అధినేత నిడిగొండ నరేష్ కుమార్



**బచ్చన్నపేట జూన్ 29 ( జనం సాక్షి)**వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ నూతనంగా ఎన్నుకోబడిన ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోహన్ చరణ్ మాఝి ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు కలిసి చేసిన పనులను నెమరేసుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు, తరువాత వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల గూర్చి తెలుసుకొని అభినందించారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన తెగకు చెందిన ఒక సాధారణ వ్యక్తి ఒక గ్రామానికి సర్పంచ్ గా ప్రస్థానాన్ని మొదలు పెట్టి నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా సేవ చేస్తూ నిత్య కృషితో మొక్కవోని ధైర్యంతో అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం గొప్ప విషయం అని ఇతని జీవిత ప్రస్థానం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడుతూ రాష్ట్ర ప్రజలకి సుభిక్షమైన అందించాలని ఆకాంక్షిస్తూ ఆన ందాన్ని వ్యక్తపరిచారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్



**బచ్చన్నపేట జూన్ 29 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన బందారం అంజమ్మ మృతిచెందగా మధ్యతరగతి కుటుంబం కావడంతో విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం అందించినందుకు మృతురాలి కుటుంబ సభ్యులు జంగిటివిద్యనాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందారం క్రాంతి గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జ్యోతి ఉమాపతి గ్రామస్తులు శివయ్య, ధనం జయ,భద్రయ్య,నరసమ్మ, మల్లయ్య, సుదర్శన్ లు పాల్గొన్నారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పోలీస్ కమిషనర్



**వరంగల్ ఈస్ట్, జూన్ 29 (జనం సాక్షి)** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శనివారం ఉదయం పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న పోలీస్ డిజిపి రవి గుప్తాకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వాగతం పలికి పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం డీజిపి కి సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. డిజిపిని కల్సిన వారిలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వున్నారు.

## మండల అభివృద్ధి పనుల కోసం కలెక్టర్ కి వినతి కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు



**కన్నాయిగూడెం జూన్ 29 జనంసాక్షి..** శనివారం రోజున పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిం ది.ములుగు జిల్లా లోని కన్నాయిగూడెం మండలం వెనుకబడిన ప్రాంతమని మా మండల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని రోడ్లు,పాఠశాలు, సైడ్ డ్రైనేజీ లు, వివిధ అభివృద్ధి పై ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక చొరవ చూపించి అభివృద్ధి చేయాలనీ కోరడ మైనది ఈ విషయమై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది నిరసన



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 29, ( జనం సాక్షి ) :** బాలానగర్ మండల గిర్దావర్ వెంకట్ రెడ్డి పై జడ్చర్ల శాషన సభ్యుడు అనిరుధ్ రెడ్డి దుర్భాషలాడినందుకు నిరసనగా డివిజన్ కేంద్రంలోని తసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ స్టేషన్ ఘన్పూర్ ఆద్వర్యంలోతహశీల్దార్ కార్యాలయం సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసనతెలిపారు. అనంతరంతహశీల్దార్ కి లేఖ సమర్పించడం జరిగినది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల గిర్దావర్ వెంకట్ రెడ్డి పై తహసీల్దా ర్ కార్యాలయం లో ఆదివారం రోజున తహసీల్దార్ కార్యాలయంలో ఏం పని అనిజడ్చర్ల శాషన సభ్యుడు అనిరుధ్ రెడ్డి దుర్భాషలాడి,గిర్దావర్ వెంకట్ రెడ్డి నిసస్పెండ్ చేయించినందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగిందని అన్నారు. అకారణంగా తహశీల్దారు కార్యాలయములో చొరబడి దుర్భాషలా డి, సస్పెండ్ చేయించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అర్జున్, రవిందర్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమూహిక అక్షరాభ్యాసం

**దంతాలపల్లి జూన్ 29(జనం సాక్షి)**మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సామూహిక అక్షరబ్యాసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధు, రాములు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి బయట ఎవరూ కూడా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువు నేర్చుకోవాలని, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్
### టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ ప్రసాద్



**తొర్రూరు టౌన్ :జూన్ 29 (జనం సాక్షి).** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మెయిన్ రోడ్ పై నిర్మిస్తున్న కాల్వపనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ రోడ్ లో అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు కాల్వ నిర్మాణ కొలతలు పరిశీలించడం జరిగిందన్నారు. పాలకేంద్రం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు 50 ఫీట్ల మీదనే నిర్మాణం చేపడుతున్నామని ఎవరు కూడా వదంతులు నమ్మవద్దని పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఒక దగ్గర 48 ఫీట్లు ఒక దగ్గర 50 ఫీట్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదులు అందినందున కొలతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. టౌన్ ప్లానింగ్ అధికారి ఖురేషి. కాంట్రాక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై సలహాలు



**నెరడిగొండ జూన్29(జనంసాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు రైతు భరోసా లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు.శనివారం రోజున మండలంలోని కుమారి గ్రామ ప్రాథమిక సహకార సంఘము చైర్మన్ ఆధ్వర్యంలో రైతు భరోసా రైతు బంధు పథకంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పై రైతులకు సలహాలు సూచనలు చేసి అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్,జిల్లా ఎడి పుల్లయ్య ఏఈఓ అరుణ అపర్ణ మాజీ సర్పంచ్ రాజు సిఈఓ ప్రవీణ్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి



### ఎం ఈ ఓ చదువుల సత్యనారాయణ

**నల్లబెల్లి జూన్ 29 (జనం సాక్షి):** ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రైవేటు పాఠశాలలు తూచా తప్పకుండా పాటించాలని లేనియెడల పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎంఈఓ చదువుల సత్య నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శవాణి పాఠశాలలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన ఎంఈఓ ఆ పాఠశాలపై శనివారం తనిఖీలు నిర్వహించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, విద్యార్థులను వ్యక్తిగతంగా అడిగి వివరాలను సేకరించారు. అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారన్న విషయం గూర్చి ఇచ్చిన షోకాస్ నోటీస్ కు ప్రిన్సిపాల్ నుండి సంజాయిషి, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి అభిప్రాయాలు తీసుకుని తదుపరి చర్యలకై విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను విచారించి బలవంతంగా అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను అమ్మ వద్దని హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ తీర్మానం ప్రకారం అవసరమున్న విద్యార్థులకు మాత్రమే పుస్తకాలను పంపిణీ చేయాలని తెలిపారు. లేనియెడల పాఠశాల పై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా పాఠశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందేలా చూడాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. ఈ విచారణలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, సిఆర్పి రవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిడిపిఓ పై ఆరోపణలు అవాస్తవాలు



**ఖానాపూర్ జూన్ 29 (జనంసాక్షి)**సిడిపిఓ, సూపర్వైజర్ ల మీద చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలు అని అంగన్వాడి టీచర్ అసోసియేషన్ టిఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ ఖండించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కార్యాలయ ప్రాంగణంలో శనివారం అంగన్వాడి టీచర్లతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. తమను మనస్థాపానికి గురి చేస్తున్నారని తాము విధులు సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అవాస్త ఆరోపణలు మానుకొని తమ విధులను సక్రమంగా నిర్వర్తించుకునే విధంగా సహకరించాలని ఆమె కోరారు. ప్రాజెక్టు పరిధిలో 244 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 228 అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు చెబుతున్న సమాచారాన్ని పక్కనపెట్టి ఒకరిద్దరు కావాలని చేస్తున్న ఆరోపణలు లెక్కకు తీసుకోవడం ఏమాత్రం సరికాదన్నారు. ఎలాంటి నగదు వసూలు ఇప్పటివరకు తమ ప్రాజెక్టు పరిధిలో జరగలేదని, వారి అంగన్వాడి కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునేందుకు తమకు తామే ఫ్లెక్సీ వ్యాపారితో ఒప్పందం కుదుర్చుకున్నది వాస్తవం అని స్పష్టం చేశారు. పదేపదే ప్రసార మాధ్యమాల్లో అంగన్వాడి టీచర్లు, ఆయాల గురించి దుష్ప్రచారం జరుగు తుందని వారు ఆవేదనతో చెప్పారు. ఇప్పటికైనా వాస్తవాస్తవాలు తెలుసుకొని ప్రకటనలు చేయాలని వారు ప్రకటనలు చేసిన వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో ఆమె వెంట టిఎన్జీవో బాధ్యులు వరలక్ష్మి, లీలారాణి, చందు రాణి, సుకన్య, చంద్రకళ, సరళ, మంగమ్మ, కవిత, లక్ష్మి, సుమలత, నర్మదా, దేవిక, గంగలత, జ్యోతి, రాజేశ్వరి, వెంకటమ్మ, నాగవ్వ, లతోపాటు అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

## మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ కన్నుమూశారు,వారి పార్థివ దేహాన్ని నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్,జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్



**నెరడిగొండజూన్29(జనం సాక్షి)**ఆదిలాబాద్ జిల్లా రాజ కీయ ఉద్దండుడు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆదిలాబాద్ జిల్లా ఎం పిగా జడ్పీ చైర్మన్గా విశేష సేవ లందించి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తన ప్రస్థానాన్ని కొనసాగించారని ,అతని సేవలు చిరస్మరణీయమని బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాధవ్ అన్నారు.శనివారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైన మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో తుదిశ్వాస విడిచారు.మరణ వార్త తెలుసుకుని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు.ఈ సందర్భంగా ఉట్నూర్ లోని వారి నివాసంలో రాథోడ్ రమేష్ గారి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు రాథోడ్ రమేష్ గారి మృతదేహాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వారితో పాటు మాజి ఏఎంసి చైర్మన్ శ్రీరాం నాయక్ నారాయణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్ పై మోడీ బాధ్యత వహించాలి

**కేజీ పై సుప్రీమ్ కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**
**నీట్ పరీక్ష ను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి**
**నీట్ లీకేజీ పై పీ డి ఎస్ యు విద్యార్థి నాయకుల నిరసన**




**బయ్యారం,జూన్29(జనంసాక్షి):**ఎంబిబిఎస్ ఇతర వైద్య విద్య, కోర్సుల్లో ప్రవేశాలకు నిర్యహిం నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... ఎంబీబీఎస్ ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహించిన నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు దేశ ప్రధాని మోడీ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని బీహార్ లో రూ. 30 లక్షలకు నీటి ప్రశ్న పత్రాలు విక్రయించారని ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని వారు మండిపడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తవిస్తుంది అని అన్నారు.ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బిజెపి హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నది అని అంటున్నారు. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను విడుదల తేదీలను పది రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నీట్ పరీక్షలను రాష్ట్రాల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, జైపాల్, ప్రకాష్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే. -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల జూన్ 29( జనంసాక్షి )**ప్రతి ఉద్యోగికి విరమణ సహజమేనని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని జడల్ పేట శివారు భీష్మ నగర్ పాఠశాల ఉపాధ్యాయులు న్యాసాన్ని మనోహర్ రావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు .అనంతరం వారి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావం సచ్చీలత, వృత్తి పట్ల గౌరవం కలిగిన ఆదర్శ ఉపాధ్యాయుడు మనోహర్రావు అని, ఇంత గొప్ప ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చెందడం విద్యార్థులకు, గ్రామానికి, తీరని లోటు అని , అనేకమంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ప్రాథమిక విద్యార్థులకు బంగారు బాటలు వేశారని, అంతేకాకుండా పిఆర్టియు సంఘంలో చురుకైన కార్యకర్తగా 26 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేసినందుకు గుర్తింపుగా ఈరోజు ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పిఆర్టియు సంఘం పక్షాన ఎంతోమంది ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హాజరై ఇంత ఘనంగా సన్మానించుకోవడం చాలా గర్వించదగ్గ విషయమని ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు. కాబట్టి వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్యాలతో వారి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూసునపు కిరణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఊర్మిళా రెడ్డి, మొగుళ్ళపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి ,పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఉపాధ్యాయురాలు మంజుల తో పాటు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత

**ఏజెన్సీ ప్రాంతం పై ప్రత్యేక నిఘా**
**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు**
**ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే**



**ఏటూరు నాగారం,జూన్ 29(జనంసాక్షి).**ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయలవిలువైన గంజాయిని పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రములోని అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏటపాక మండలంలోని గుండాల కాలనీ గ్రామానికి చెందిన పిల్లం వీర్రాజు 29 సంవత్సరాలు, తండ్రి సోమరాజు, వృత్తిరీత్యా పెయింటర్ గా పనిచేస్తూ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో అనుమానస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి తనిఖీ చేపట్టగా %శ్రీ% నాలుగు లక్షల రూపాయలు విలువ గల, 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఏఎస్పీ కార్యాలయం ఆవరణలో శనివారం గంజాయి తరలిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మహేష్ బాబాసాహెబ్ గీతే మాట్లాడుతూ..గుప్పుమంటున్న గంజాయి యువతే టార్గెట్ గా మత్తు మాఫియా అరాచకం పై పోలీసులకు చిక్కకుండా గంజాయి సరఫరా చాపకింద నీరుల విస్తరిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో తన పంజాను విసురుతూ కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మొత్తం మాఫియా, గంజాయి సరఫరా చేస్తూ రాత్రికి రాత్రే కోట్లకు పడగలెత్తుతున్న గంజాయి కేటుగాళ్లపై ఎప్పటికప్పుడు పోలీసులు వాహన తనిఖీలు చేస్తూ, వారి ఆట కట్టిస్తున్నారు.గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో, చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, పోలీసులు గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మల్లేష్**



**చిట్యాల జూన్ 29 (జనంసాక్షి)** వినియోగదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పెట్రోల్ బంకు లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శని వారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లో ఉన్న టువంటి పెట్రోల్ బంకులలో ఎక్కడ కూడా పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు మంచినీటి సౌకర్యం, బాత్రూం సౌకర్యం, వెహికల్స్ కు గాలి ఒక లీటర్ పెట్రోల్ కనీసం 50 ,60 కిలోమీటర్ల మైలేజ్ ఇవ్వాలి. కానీ బంకులలో ఎక్కడ కూడా అంత మైలేజ్ రావడం లేదు. అంటే కల్తీ జరుగుతున్నా ,అధికారులు పట్టించుకోవడం లేదు. వాళ్ళ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరసిల్లుతుంది. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెట్రోల్ బంకులలో తనిఖీలు నిర్వహించాలని కోరారు.

## బిజేపి యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**పలిమెల, జూన్ 29 (జనం సాక్షి)** పలిమెల మండల బిజేపి యూత్ అధ్యక్షుడు లంగరి ఉపేందర్ దుద్దిల్ల శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. సర్వాయిపేట గ్రామానికి చెందిన పలిమెల మండల బిజేపి యూత్ అధ్యక్షులు లంగారి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. పలిమెల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేసేది ఒక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు, కాంగ్రెస్ నాయకులు బౌతు రామ్ చందర్, దాసరి రాజుమరియు దుర్గం ఆనంద్ పాల్గొన్నారు.

## మండలంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సందర్శన



**మహదేవపూర్ జూన్ 29 (జనంసాక్షి)** మండలంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి సందర్శించారు. ఎల్కేశ్వరం గ్రామపంచాయతీలోగల పరకోలేషన్ ట్యాంక్ వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పరిశీలించారు. ఆనంతరం మండల కార్యాలయంలో ఈజీ ఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసి స్టెంట్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వసుమతి మాట్లాడుతూ .గుడ్ గవర్నెన్స్ పారామీటర్స్ అయినా జాబ్ కార్డ్ అప్డేషన్, సెవెన్ రిజిస్టర్, వర్క్ ఫైల్స్, వర్క్ సైడ్ బోర్డ్, మొదలగు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపివో కందికొండ రమేష్.జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ మధుకర్, తిరుపతి , కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, అన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి పట్ల బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి

**నిర్మల్ బ్యూరో, జూన్29,జనంసాక్షి,,** ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి నాయకులు రాథోడ్ రమేష్ హఠాన్మరణంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఆయన ఆకస్మిక మరణం బీజేపీకి తీరని లోటని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ గా, శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధికి, గిరిజనుల అభ్యున్నతికి అండగా నిలిచారన్నారు. రమేష్ రాథోడ్ అకాలమరణం అందరిని కలచివేసిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## ధర్మపురి శ్రీనివాస్ మృతి తీరని లోటు



**భైంసా జూన్ 29 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,మాజీ పి.సి.సి అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ మృతి రాష్ట్రానికి తీరనిలోటని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు అన్నారు. డి శ్రీనివాస్ మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేశారు రాష్ట్ర మంత్రిగా ఆయన ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు.